ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.02.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం ఈ మధ్యాహ్నం టెల్ అవీవ్ చేరుకున్నారు.

2. స్వదేశీ రక్షణ పరిశ్రమను విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

3. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఆరోపించారు.

4. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద ఇప్పటి వరకు 28 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి చెప్పారు.

**FUR. REV. PM ISRAEL ARRIVAL**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం ఈ మధ్యాహ్నం టెల్ అవీవ్ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహూ, ఆయన సతీమణి సారా నేతన్యాహూ మోదీకి ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో స్వాగతం పలికినందుకు నేతన్యాహూ దంపతులకు సోషల్ మీడియా పోస్టులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిపి,

భారత్–ఇజ్రాయెల్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసే ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇజ్రాయెల్ లో ఇది రెండో పర్యటన. టెల్ అవీవ్‌లో మోదీ - నేతన్యాహూ మధ్య ప్రత్యేక సమావేశం జరిగిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ తరువాత మోదీ జెరూసలెంకు బయలుదేరి వెళతారు. అక్కడ ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఇజ్రాయెల్ - భారత్‌కు వ్యూహాత్మక, సాంకేతిక రంగాల్లో ముఖ్య భాగస్వామి. విజ్ఞానం–సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, వ్యవసాయ రంగాల్లో ఇరు దేశాల మధ్య పటిష్టమైన సహకారం కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

**NSD**

**RAJNATH- IFS OFFICERS**

స్వదేశీ రక్షణ పరిశ్రమను విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో దేశంలోనే రక్షణ సామగ్రి ఉత్పత్తులు, ఎగుమతులు పెంచుతున్నామని చెప్పారు. న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్ లో భారత విదేశాంగ సేవ (IFS) శిక్షణాధికారులతో మాట్లాడుతూ మంత్రి... భారత్ ఒకప్పుడు రక్షణ సామగ్రిని ఎక్కువగా దిగుమతి చేసుకునేదని, ఇప్పుడు దేశీయంగా ఉత్పత్తి చేస్తూ అలాగే ఎగుమతి చేసే దేశంగా ఎదిగిందని చెప్పారు. ప్రపంచ దేశాలు భారత్ అభివృద్ధిని గమనిస్తూ, నాయకత్వ పాత్రను ఆశిస్తున్నాయని తెలిపారు. విదేశాంగ సేవాధికారులు కొత్త ఆలోచనలు, దేశ నాగరికత విలువలను ఎప్పుడూ మరిచిపోకూడదని సూచించారు.

**NSD**

**SHIVRAJ-KRISHI VIGYAN MELA**

న్యూఢిల్లీలో పూసా కృషి విజ్ఞాన్ మేళాను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌహాన్... రైతులకు ఎరువుల సరఫరా మెరుగుపరుస్తున్నామని, నకిలీ పురుగుమందుల అమ్మకాలను అరికడుతున్నామని తెలిపారు. త్వరలో రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు ఫార్మర్ ఐడీ

తీసుకురానున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద సుమారు 1 లక్ష 92 వేల కోట్ల రూపాయలు రైతులకు పంపిణి చేసినట్లు తెలిపారు.

బైట్ ... **SHIVRAJ**

ఈ మేళా శుక్రవారం వరకు కొనసాగుతుందని మంత్రి చెప్పారు.

**NSD**

**CULTURE MINISTRY-MOU**

సంస్కృతి మంత్రిత్వ శాఖ – భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య - ఫిక్కీ దేశ సాంస్కృతిక, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి సమగ్ర వ్యూహం రూపొందించేందుకు ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం సంస్కృతి, ఆర్థికాభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా దేశంలోని కళాకారులు, శిల్పులకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. అలాగే సాంస్కృతిక ఉత్పత్తులు, సేవలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఈ ఒప్పందం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి అన్నారు.

**NSD**

**BJP-CONGRESS**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఆరోపించారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రయోజనాలను ప్రమాదంలోకి నెట్టుతున్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పెరుగుతున్న ప్రజాదరణను, భారత్ ఎదుగుదలను కాంగ్రెస్ తట్టుకోలేకపోతుందని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ - చరిత్రలో విదేశీ ప్రభావానికి లోనై - జాతీయ, ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీపడిన సందర్భాలు ఉన్నాయని కూడా పీయూష్ గోయల్ అన్నారు.

బైట్ ... పీయూష్ గోయల్

**NSD**

**MANDAVIYA - CONFERENCE**

దేశ వ్యాప్తంగా గిగ్ కార్మికులకు భద్రతా పరంగాను, మెరుగైన పని వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన ఒక సదస్సులో మాట్లాడుతూ మంత్రి... ప్రస్తుత డిజిటల్ యుగంలో గిగ్ ఆర్థిక వ్యవస్థ - యువత, మహిళలు, దివ్యాంగులకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నదని చెప్పారు. ఈ కార్మికులకు సరైన సామాజిక భద్రత, బీమా, ఆరోగ్య సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చూడటం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**KUMARASWAMY-EV**

ఈ ఏడాది ఇప్పటి వరకు పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద 28 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఫిక్కీ జాతీయ ఎలక్ట్రిక్ వాహనాల సదస్సులో ఆయన మాట్లాడుతూ... అమ్ముడైన వాహనాల్లో 20 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, దాదాపు 3 లక్షల మూడు చక్రాల వాహనాలు ఉన్నాయని తెలిపారు. అలాగే ప్రధాన నగరాల్లో 14 వేలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులకు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. పెద్ద సంఖ్యలో ఎలక్ట్రిక్ వాహనాలు వాడటం వల్ల నగరాల్లో గాలి కాలుష్యం తగ్గుతుందన్నారు. యూరోపియన్ యూనియన్, ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల ఎలక్ట్రిక్ వాహనాలు, వాటి విడి భాగాల ఎగుమతులకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఎలక్ట్రిక్ మొబిలిటీ కేవలం వాతావరణ మార్పు నివారణకు మాత్రమే కాకుండా, పారిశ్రామిక వ్యూహం, తయారీ రంగానికి మంచి అవకాశమని మంత్రి పేర్కొన్నారు.

బైట్ ... హెచ్.డి. కుమారస్వామి

**NSD**

**IMD-WEATHER**

వచ్చే వారం రోజుల్లో దేశ వాయువ్య ప్రాంతంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్

వరకు పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు - మధ్య  భారత్ లో వచ్చే నాలుగు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరుగుతాయని అంచనా వేసింది. అలాగే, ఛత్తీస్‌గఢ్‌లో కొన్ని ప్రాంతాల్లో రేపటి వరకు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జమ్మూ-కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో శుక్ర, శనివారాల్లో తేలికపాటి వర్షం లేదా మంచు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

**NSD**

**T20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు కొలంబో లోని R ప్రేమదాస స్టేడియంలో జరుగుతున్న గ్రూప్ 2 సూపర్-8 మ్యాచ్ లో శ్రీలంక- న్యూజిలాండ్ జట్లు తలపడతాయి. టాస్ గెలిచిన శ్రీలంక జట్టు మొదటగా బౌలింగ్ ఎంచుకుంది. కాగా, నిన్న శ్రీలంకలోని పల్లెకెలే అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరిగిన గ్రూప్ 2 సూపర్-8 మ్యాచ్ లో ఇంగ్లాండ్ జట్టు పాకిస్తాన్ పై 2 వికెట్ల తేడాతో విజయ సాధించింది.

NSD

**PM AWARD- YOGA**

ఆయుష్ మంత్రిత్వ శాఖ 2026 సంవత్సరానికి ప్రధానమంత్రి యోగా అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానించింది. వ్యక్తులు, సంస్థలు అనే రెండు విభాగాల్లో ఈ అవార్డులు ఇస్తారు.

**NSD**

**క్లోజింగ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. రేపు ఉదయం 6 గంటల 45 నిమిషాలకు ప్రసారమయ్యే ప్రాంతీయ వార్తల్లో మళ్లీ కలుద్దాం.

**GAURAV EP I 25.2.26**

**REV NEW PM ISRAEL ARRIVAL**

Prime Minister Narendra Modi reached Tel Aviv this afternoon on a two-day visit to Israel. He received a ceremonial welcome upon arrival. Israeli Prime Minister Benjamin Netanyahu, along with his wife Sara Netanyahu, welcomed Mr. Modi at the airport. In a social media post, Mr. Modi conveyed his deep appreciation for the honour of being received by Benjamin Netanyahu and Ms. Sara Netanyahu at the airport. He added that he looked forward to engaging in bilateral discussions and achieving fruitful outcomes that would further strengthen the India-Israel friendship.

External Affairs Ministry said in a social media post that this is Prime Minister Modi's second visit to Israel in nine years. **Prime Minister Modi held a tete e tete with Mr Netanyahu in Tel Aviv. Thereafter, he left for Jerusalem where he will address the Israeli Parliament, Knesset later today.**

Israel is an important partner of India across strategic and technological domains, with deep cooperation in science and technology, innovation, defence and agriculture. The relationship is anchored in mutual trust, shared priorities and a growing convergence in futuristic technologies.

**<><>Suparna/1833 hrs**

**BS DP-I 25-02-2026**

**SHIVRAJ-KRISHI VIGYAN MELA**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today inaugurated the Pusa Krishi Vigyan Mela in New Delhi. Speaking on the occasion, Mr Chouhan said that the government is strengthening fertilizer access, curbing fake pesticide sales and will soon introduce Farmer ID to streamline loans to farmers. He underlined that nearly one lakh 92 thousand crore rupees have been disbursed to farmers under the Pradhan Mantri Fasal Bima Yojana.

**BYTE- SHIVRAJ SINGH CHOUHAN IN GNR MAIL**

Seeking coordinated efforts between the Centre and states, Mr Chouhan that Mela should become a Maha Kumbh of agriculture, enabling a large number of farmers to showcase their products along with agriculture oriented innovation. The two-day event will continue till Friday.

**<><><>ARZOO/PRIYA/1223 HRS**

**AURAV EP-I 25-02-2026**

**KUMARASWAMY-EV**

Union Heavy Industries Minister H.D Kumaraswamy today said that more than 28 lakh electric vehicles have been sold under PM E-drive scheme as of February this year. He said this while addressing the 3rd Federation of Indian Chambers of Commerce and Industry's National Conference on Electric Vehicles in New Delhi. The Minister noted that the sold vehicles include over 20 lakh electric two-wheelers and nearly 3 lakh electric three-wheelers. Further, Mr Kumaraswamy underlined that public transport electrification has also gained momentum with over 14 thousand electric buses sanctioned across major cities. The Minister said that the inclusion of EVs in large numbers is improving urban air quality, ensuring policy continuity for domestic manufacturers. He further stated that India's expanding network of Free Trade Agreements with European Union, Australia and United Arab Emirates is opening new pathways for electric vehicles and its components. Mr Kumaraswamy noted that electric mobility is not merely a climate initiative, but an industrial strategy, a manufacturing opportunity, and a technological leap aimed at building future industries while addressing present challenges.

**S/B-H D KUMARASWAMY IN GNR MAIL**

**GAURAV EP-I 25.02.2026**

**RAJNATH- IFS OFFICERS**

Defence Minister Rajnath Singh today emphasised the Government’s determination for expanding the capacity of indigenous defence industry for both local production and exports under Aatmanirbhar Bharat and the crucial role played by Indian diplomats in realising the vision. Addressing the Trainee officers of the Indian Foreign Service at South Block in New Delhi, Mr Singh stated that India has traversed a long distance from being a major importer of defence equipment to a manufacturer and exporter of platforms in all domains. He highlighted that the global comity of nations is closely following country’s growth story and looking up to its leadership role. Mr Singh further urged the officers to remain open to new ideas, perspectives from every culture and carry with them the values of the nation’s civilisational wisdom.

**SHIVANG/ANUPAM/1707 HRS**

**GAURAV EP-I 25.02.2026**

**CULTURE MINISTRY-MOU**

The Ministry of Culture and the Federation of Indian Chambers of Commerce and Industry today signed a MoU to develop a comprehensive strategy for country's Cultural and Creative Economy. In a social media post, Union Culture and Tourism Minister Gajendra Singh Shekhawat said that this agreement is an important step toward making culture the foundation of economic prosperity. He added that it will help secure a brighter future for the country's artists and artisans. The Minister further said that the MoU can play a key role in gaining global recognition for cultural products and services.

**SHIVANG/SUPARNA/1557 HRS**

**GAURAV DP-I 25.02.2026**

**BJP-CONGRESS**

Union Minister and senior BJP leader Piyush Goyal has accused Congress leader Rahul Gandhi of compromising with National interests. Addressing a press conference in New Delhi, Mr Goyal alleged that the Gandhi Family and Congress Party are putting the interests of the countrymen at stake. He also said that they cannot tolerate the growing popularity of Prime Minister Narendra Modi and India's dominance in the emerging world. Mr Goyal further alleged that it has been in the history of Congress party of compromising national and public interests under the influence of foreign powers.

**S/B- PIYUSH GOYAL**

**ANKIT/PH/SHIVANG/1538 HRS**

**GAURAV EP-I 25.02.2026**

**MANDAVIYA - CONFERENCE**

Union Labour and Employment Minister Dr Mansukh Mandaviya today said that the government is fully committed to provide gig and platform workers with a secure, dignified, and better work environment. He said this while addressing Powering Inclusive Growth, role of platforms conference held in New Delhi. He highlighted that in today's digital age, the gig economy is offering new opportunities to millions of youth, women, and persons with

disabilities. Mr Mandaviya further said the government's collective priority is to ensure that these workers receive adequate social security, insurance, health facilities, and opportunities for skill development.

**<><>PRIYA /ADITYA 1528 HRS**

**BS DP-I 25-02-2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast a gradual rise in maximum temperature by two to three degrees Celsius over northwest parts of the country during the next seven days. IMD also predicted a gradual rise in maximum temperature by two to three degrees Celcius over Central and East India during the next 4 days. Meanwhile, the weather agency said that isolated to scattered light rainfall with thunderstorms and lightning is expected over Chhattisgarh till tomorrow. IMD also predicted isolated light rainfall or snowfall over Jammu-Kashmir, Himachal Pradesh and Uttarakhand on Friday and Saturday.

**<><><> VISHNU/1341HRS**

**GAURAV EP-I 25.02.2026**

**PM AWARD- YOGA**

The Ministry of Ayush has invited applications for the Prime Minister's Awards for Yoga 2026, aims to inspire broader participation,innovation and leadership in the field. Ministry of Ayush informed that the award will be given in two categories in Individuals and Institutions. Each awardee will receive trophy, certificate and cash award of 25 lakh rupees. Ministry informed that this award will recognize exemplary contributions toward the development andpromotion of Yoga at both National and International levels. It added that the last date for submission of applications is the 21st of next month. Eligible individuals and institutions can apply through the National Awards Portal.

**<><>SAKLEN/ADITYA/1726 HRS**